జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 5 మే 2026 పేజీలు : 14






2 లో..

## ఘనంగా రైతు వారోత్సవాలు

# రైతులకు ఇబ్బందులు లేకుండా
# యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**భువనగిరి మే 04(ప్రజా జ్యోతి న్యూస్)**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తితో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తగిన రక్షణ

...మిగతా 2లో



# బరి తెగిస్తున్న మట్టి మాఫియా!

**సర్కారు భూములే లక్ష్యంగా చెలరేగుతున్న అక్రమార్కులు**
**ఎనగంటి తండ , పీపల్ పహాడ్, అల్లాపురంలో రెవెన్యూ పరిధిలో భూదోపిడీ**
**అర్ధరాత్రి 12 దాటితే జేసీబీల జాతర.. టిప్పర్ల హోరు**
**అధికారుల హెచ్చరికలు బేఖాతరు..**
**ఉక్కుపాదం మోపాలని ప్రజల డిమాండ్**

2 లో..

## నీరు--విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే ఆదేశాలు

**భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి)**



ఎంపీడీఓ కార్యాలయంలో తాగునీరు, విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో నీటి కొరత, లీకేజీలు, మోటార్ల లోపాలు, అలాగే తక్కువ వోల్టేజ్, పవర్ ట్రిప్పింగ్ సమస్యలను పరిశీలించారు. తాగునీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, లీకేజీలు వెంటనే సరిచేయాలని, విద్యుత్ సమస్యలకు ట్రాన్స్‌ఫార్మర్లు, పోల్స్ ఏర్పాటు చేసి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

7



## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్



**హాలియా,మే4(ప్రజా జ్యోతి)**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల ందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి కూలికి పని కల్పించి ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన అన్నారు.గ్రామంలోని సన్న చిన్న కారు రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, వార్డు సభ్యులు బూడిద శ్రీను, కాంగ్రెస్ నాయకులు పల్లె శ్రీనివాస్ రెడ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు వారోత్సవాలు

**చింతలపాలెం, మే 4 (ప్రజా జ్యోతి) :**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో చింతలపాలెం మండలంలోని రైతు వేదికలలో సోమవారం రైతు వారోత్సవాలు నిర్వహించారు. మండలంలోని చింతలపాలెం, చింత్రియాల, దొండపాడు గ్రామాల రైతు వేదికల్లో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం మూడు క్లస్టర్ లలో మొత్తం 15 మంది రైతులకు భూసార పరీక్షా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశాంక్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, భవన్, దుర్గాభవాని, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలి:

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టార్పాలిన్ కవర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తైన ప్రదేశాల్లో ఉంచుకోవాలని సూచించారు. గాలుల వల్ల కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు చేరవేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, షామియానాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. తేమ కొలిచే యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, హమాలీలు మరియు వాహనాల కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ, మండల స్థాయి అధికారులు పర్యవేక్షించాలని, మే నెల చివరి నాటికి 80 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని మంత్రి లక్ష్యంగా నిర్దేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, అన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు సరిపడా ఉండేలా చూసుకోవాలని, ప్రతిరోజు కొనుగోలు వివరాలను సమయానికి నమోదు చేయాలని ఆదేశించారు. ఓపీఎంఎస్‌లో వెంటనే వివరాలు నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం త్వరగా దిగుమతి అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా



ముందస్తు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యే వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బరితెగిస్తున్న మట్టి మాఫియా!

## సర్కారు భూములే లక్ష్యంగా చెలరేగుతున్న అక్రమార్కులు

## ఎనగంటి తండ , పీపల్ పహాడ్, అల్లాపురంలో రెవెన్యూ పరిధిలో భూదోపిడీ

## అర్ధరాత్రి 12 దాటితే జేసీబీల జాతర.. టిప్పర్ల హోరు

## అధికారుల హెచ్చరికలు బేఖాతరు.. ఉక్కుపాదం మోపాలని ప్రజల డిమాండ్





**చౌటుప్పల్, మే 4 ( ప్రజా జ్యోతి ): చౌటుప్పల్**

మండలంలోని సరిహద్దు రెవెన్యూ గ్రామాల్లో మట్టి మాఫియా పడగ విప్పింది. అధికారులు గతంలో పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినా, జరిమానాలు విధించినా అక్రమార్కుల తీరులో మార్పు రావడం లేదు. "మాకు అడ్డెవరు? మమ్మల్ని ఆపే వారెవరు?" అన్న ధోరణితో రాత్రి వేళల్లో అటు ప్రభుత్వ సంపదను, ఇటు రైతుల భూములను కొల్లగొడుతూ రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తున్నారు. అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని, యధేచ్ఛగా సాగుతున్న ఈ భూదోపిడీపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సర్కారు, రైతుల భూములే టార్గెట్.. సంపద హాంఫట్!**

ఎనగంటి తండ, పీపల్ పహాడ్, అల్లాపురం రెవెన్యూ పరిధిలో గత కొద్దిరోజులుగా అక్రమ మట్టి రవాణా పరాకాష్టకు చేరింది. ముఖ్యంగా ప్రభుత్వానికి చెందిన బంజరు భూములు, శిఖం భూములు, మరియు గుట్టల ప్రాంతాలే లక్ష్యంగా మాఫియా పాగా వేసింది. ఎటువంటి మైనింగ్ అనుమతులు లేకుండా, ప్రభుత్వానికి నయాపైసా 'సీనరేజ్' చెల్లించకుండా కోట్ల రూపాయల విలువైన మట్టిని తరలిస్తున్నారు. పగటిపూట నిశ్శబ్దంగా ఉంటూ ఎక్కడ తవ్వాలో 'రెక్కీ' నిర్వహించే ఈ ముఠాలు, అర్ధరాత్రి 12 గంటలు దాటగానే భారీ జేసీబీలతో రంగంలోకి దిగుతున్నాయి. తెల్లవారుజాము 4 గంటల వరకు వందలాది టిప్పర్లు రహదారులపై హోరెత్తుతుండటంతో గ్రామస్థులు కంటిమీద కునుకు లేకుండా గడపాల్సి వస్తోంది.

రైతులకు మాయమాటలు.. నేలతల్లికి గాయాలు!

మట్టి మాఫియా ఆగడాలు కేవలం ప్రభుత్వ భూములకే పరిమితం కాలేదు. అల్లాపురం, ఎనగంటి తండ పరిధిలోని అమాయక రైతుల వద్దకు వెళ్లి.. "మీ పొలం చదును చేస్తాం, గట్లు పోస్తాం" అని మాయమాటలు చెప్పి భారీ స్థాయిలో మట్టిని తవ్వుకుపోతున్నారు. శాస్త్రీయత లేని ఈ తవ్వకాల వల్ల పచ్చని పొలాలు ఇప్పుడు లోతైన చెరువులను తలపిస్తున్నాయి. ఎవరైనా అడ్డు చెప్పాలని చూస్తే.. "మా వెనుక రాజకీయ పెద్దలున్నారు, అధికారులు మమ్మల్ని ఏమీ చేయలేరు" అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**హెచ్చరికలు 'కాగితానికే'.. అమల్లో శూన్యం!**

ఎనగంటి తండా,పీపల్ పహాడ్ పరిధిలో సాగుతున్న ఈ అక్రమ దందాను అరికట్టేందుకు రెవెన్యూ మరియు పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. గతంలో అధికారులు కొన్ని వాహనాలపై చర్యలు తీసుకున్నప్పటికీ, అవి కేవలం 'కంటితుడుపు' చర్యలుగానే మిగిలిపోయాయి. నామమాత్రపు జరిమానాలు విధిస్తుండటంతో అక్రమార్కుల్లో భయం లేకుండా పోయింది. క్షేత్రస్థాయిలో నిఘాను మరింత పటిష్టం చేసి, రాత్రి వేళల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ వంటి కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**వెంచర్ల కోసమే ఈ వికృత క్రీడ!**

చౌటుప్పల్ పరిసరాల్లో వెలుస్తున్న కొత్త రియల్ ఎస్టేట్ వెంచర్ల భర్తీ కోసమే ఈ వికృత క్రీడ సాగుతోంది. బయట మార్కెట్ ధర ప్రకారం మట్టిని కొనుగోలు చేస్తే అయ్యే ఖర్చును తగ్గించుకోవడానికి, రియల్టర్లు సమీపంలోని రెవెన్యూ భూములను లక్ష్యంగా చేసుకుని ఈ దోపిడీకి పాల్పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ప్రభుత్వ సంపదను కాపాడాలని మరియు అక్రమ రవాణాకు పాల్పడుతున్న వాహనాలను శాశ్వతంగా సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక వ్యవసాయ శాఖ - రైతు వేదిక స్థాయి కార్యక్రమం.



**పాలకవీడు, మే 4(ప్రజా జ్యోతి ):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, పాలకీడు మండలంలోని రైతు వేదికలలో ( గుడుగుంట్ల పాలెం, బొత్తెలపాలెం, జాన్ పహాడ్ ) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా యొక్క ఉపయోగాలు వివరించడం జరిగింది. రైతులు విచ్చలవిడిగా ఎరువుల వినియోగం తగ్గించి భూసార పరీక్షలు ఆధారంగానే ఎరువులు వినియోగించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్, గోపి, వెంకటేష్ గ్రామాలలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్లకు ఘన సన్మానం

## లక్ష్య సాధనలో విద్యార్థులు ముందుండాలి

## - జెన్కో సీఈ మంగేష్ కుమార్

**నాగార్జునసాగర్ మే 04 ప్రజా జ్యోతి**

పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని నాగార్జునసాగర్ తెలంగాణ జెన్కో ప్రధాన జల విద్యుత్ చీఫ్ ఇంజనీర్ వి.మంగేష్ కుమార్ ఆకాంక్షించారుసోమవారం నాగార్జునసాగర్‌లోని జెన్కో సీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం,సాగర్ డీఏవీ హైస్కూల్ మరియు పుట్టంగండి డీఏవీ స్కూల్‌కు చెందిన టాప్ టెన్ విద్యార్థులను సిఈ మంగేష్ కుమార్ ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా సీఈ మంగేష్ కుమార్ మాట్లాడుతూ,కష్టపడి చదివి పాఠశాలకుతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందించారు,క్రమశిక్షణ,పట్టుదలతో చదివితే అద్భుతమైన



ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం అందజేశారు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెన్కో ఎస్.ఈ,బి.రఘురాం,సివిల్ ఎస్.ఈ, రామకృష్ణ రెడ్డి,ఈఈ సత్య శివకుమార్ డీఈలు నరేందర్ రెడ్డి,నరసింహారెడ్డి, ఎస్ఏఓ,శిరీష,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, జె.పవన్ కుమార్,మహదేవ్ శాస్త్రి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ గా గుడిపాటి సైదులు బాధ్యతలు స్వీకరణ

## ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన పాలకవర్గం



**తుంగతుర్తి, మే 4,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ది రైతు సేవా సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గా గుడిపాటి సైదులు సోమవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు తీర్పు మేరకు బాధ్యతలు చేపట్టిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు, విత్తనాలను అందజేస్తూ సొసైటీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సొసైటీ ఇంఛార్జీ పర్సన్ గా పనిచేస్తున్న బడే సాబ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోదం శ్రీలత, పెండెం యాదగిరి, కాకులారపు భిక్షం రెడ్డి, పులుగుజ్జ యాకయ్య, ఎనగందుల రామచంద్రు, సొసైటీ కార్యదర్శి శేర్ల యాదగిరి, సిబ్బంది మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**భువనగిరి మే 04(ప్రజాజ్యోతి న్యూస్)**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన 60 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎటువంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ అర్జీలలో రెవెన్యూ శాఖకు 42, సర్వే , ల్యాండ్‌కు 6, జిల్లా పంచాయతీకి 2, కోఆపరేటివ్‌కు 2 అర్జీలు వచ్చాయి. అలాగే ఎస్సీ వెల్ఫేర్, ఇరిగేషన్, మత్స్య శాఖ, ట్రాన్స్పోర్ట్, మున్సిపాలిటీ, సివిల్ సప్లైస్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందాయి.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, డీఆర్ఓ జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన పదో తరగతి విద్యార్థులకు సన్మానం

**హాలియా,మే4(ప్రజా జ్యోతి)**

క్రమశిక్షణ పట్టుదలతో చదివి ప్రతిభ చాటిన పదో తరగతి వార్షిక ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు.సోమవారం హాలియా పట్టణంలో ప్రతిభ చాటిన మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన యం.శాలిని జి.శ్రీవల్లిక



జే.విజయ మోహన్ బి.సందీప్ విద్యార్థులను హాలియా పట్టణంలో ఇటీవల ప్రారంభించిన అభిరుచులు ఫ్యామిలీ రెస్టారెంట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాజరై శాలువా కప్పి ఘనంగా సన్మానించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉత్తమ మార్కులు సాధించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన బోధన అందుతుందని చెప్పేందుకు ఈమార్కులే నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి పట్టణానికి గ్రామ పాలన అధికారులను పెంచాలి.. కౌన్సిలర్ జాలిగం విగ్నేష్

**భువనగిరి,మే 4(ప్రజాజ్యోతి)**

జిల్లా,కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకారెడ్డి ని కలిసి పట్టణంలో జనాభా,ప్రకారం నలుగురు గ్రామ పాలన అధికారులు ఉండాల్సి,ఉండగా కేవలం ఒక్కరు,మాత్రమే ఉండడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని అందులో ఇప్పుడు కొత్త విద్యా సంవత్సరం మొదలవు తున్నందున విద్యార్థులకు క్యాస్ట్,ఇన్కమ్ సర్టిఫికెట్ రెసిడెన్షియల్ ఇతర సర్టిఫికెట్ల కొరకు ఎక్కువ మంది రావడం తో తీవ్ర ఇబ్బంది ఏర్పడు తుంది.కాబట్టి వెంటనే భువనగిరి పట్టణానికి మరో ముగ్గురు గ్రామ పాలన అధికారులను కేటాయించి ఈ యొక్క సమస్యను పరిష్కరిం చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీనికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే వెంటనే ఇట్టి సమస్య ను తీరస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలిగం,విఘ్నేష్ వెంట ప్రజా సంఘాల నాయకులు



కూతాడి సురేష్ పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాల ఫలితాలపై సంబరాలు



**ఆలేరు, మే 04(ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా**

మూటకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని సందర్భంగా కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, "డబుల్ ఇంజన్ సర్కార్" ద్వారా రాష్ట్రాల అభివృద్ధి వేగవంతమవుతోందని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ విజయకేతనం ఎగరవేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్లంల శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిర్రా రవీందర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గ అశోక్, మండల కోశాధికారి సుల్తాన్ మహేందర్, మాజీ కోశాధికారి బాల్ద నరసింహ, బూత్ అధ్యక్షులు రేగు నాగరాజు, పీసరి వెంకటరెడ్డి, భూమండ్ల మురళి పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - పేరూరు మేజర్ పనులకు ఆదేశం

## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,మే4(ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ నిర్మాణ సమయంలో హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన పేరూరు మేజర్ సబ్ కెనాల్ దుర్గంధ భరితంగా మారింది.గత ప్రభుత్వాలు మేజర్ నిర్మాణ పనులకు ప్రక్షాళన కోసం పలుమార్లు పలు శాఖల అధికారుల సూచనలు తీసుకున్నారు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసి పనులు చేపట్టలేదు. కాని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో మేజర్ కాలువ ఆధునికరణ పనులు చేపడతామని ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వాగ్దానం చేసి స్థానిక శాసనసభ్యులు జై వీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో సోమవారం పేరూరు మేజర్ కాలువ ఆధునీకరణకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎన్ఎస్పి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం దిశగా పనిచేస్తుందని అన్నారు. కాలువ వెంట సిసి రోడ్డు నిర్మించి వ్యాపారులకు ఉపయోగపడేలా డిజైన్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. భద్రతతో కూడిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను తయారు చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్,కే రవీందర్ రెడ్డి,కౌన్సిలర్ యేసు రాజు కౌన్సిలర్ సలహాదారులు చిట్టి ప్రోలు కరుణాసాగర్ మజహార్ మోహినుద్దీన్,కాంగ్రెస్ నాయకులు సాగర్ రెడ్డి,మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,పాండు నాయక్,తక్కెళ్ళపల్లి సైదులు,నేర్మటవెంకట్ రెడ్డి,షేక్ అన్వరుద్దీన్,ఎన్ఎస్పి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# బిజెపి విజయోత్సవ సంబరాలు



**మోత్కూరు, మే 4 (ప్రజా జ్యోతి):**

ఐదు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాలు పశ్చిమబెంగాల్, అస్సాం' పాండిచ్చేరి, సోమవారం ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో బిజెపి గెలుపొందిన సందర్భంగా బిజెపి మోత్కూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బెంగాల్ తరహాలో నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి ఫలితం రాబోతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య, జిల్లా నాయకులు కొనతం నాగార్జున్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య సజ్జనం మనోహర్, చేకూరు మల్లేశం , కందుకూరి ప్రకాష్, కొత్తకొండ ఉషారాణి, యేష బోయిన రమణ, ఎడ్ల రాము బద్దం మహేందర్ రెడ్డి, దొంతర బోయిన సత్యనారాయణ, టంగుటూరి వెంకన్న, నెలిగొండ మచ్చ గిరి, పురుగుల కృష్ణ, గందే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ గా యరెడ్ల సత్యన్నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**పాలకవీడు,మే 4,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గా యరెడ్ల సత్యన్నారాయణ రెడ్డి సోమవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు తీర్పు



మేరకు బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు, విత్తనాలను అందజేస్తూ సొసైటీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ శ్రేణుల సంబరాలు

**తుంగతుర్తి, మే 4,(ప్రజా జ్యోతి):**

పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం సాధించడం పట్ల సోమవారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచాలు కాల్చి మిఠాయి పంచుకున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్రాల్లో అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీతోనే సాధ్యమన్నారు.

## కో-ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారం



**భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి):**

పురపాలకంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం, కో-ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కొత్తగా ఎంపికైన సభ్యులు మద్ది మధుసూదన్ రెడ్డి, బొడ రమాదేవి, సయ్యద్ ఎజాస్, మహమ్మద్ రసూల్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మున్సిపల్ పాలకవర్గం ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. పట్టణంలో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. అనంతరం భువనగిరిలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కమీషనర్ అంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ రజని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడంలో ఈ పథకం కీలకమని ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారు ప్రభుత్వ సదుపాయాలను వినియోగించుకోవాలని, అధికారులు సమర్థంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 48 గంటల్లో ధాన్యం చెల్లింపులు చేయాలి:

భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి)

మండల ఎంపీడీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు అంశంపై జరిగిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని, కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు, రైస్ మిల్లర్లకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తూ సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే ప్రధానమని పేర్కొన్నారు.



# నేటి ప్రజావాణికి 105 దరఖాస్తులు

### ప్రజావాణి పిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్ మే 04(ప్రజాజ్యోతి):ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని,నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు కూడ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 53 దరఖాస్తులు,డిఆర్డిఏ 7, డిపిఓ 5, డిఎం అండ్ హెచ్ ఓ 4 మిగిలిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 105 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్బంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శిరీష,డిపిఓ యాదగిరి,డిఎంహెచ్వో పి వెంకటరమణ,సంక్షేమ అధికారులు శంకర్,నరసింహారావు,దయానంద రాని,కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 04(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని,ఎక్కడా జాప్యానికి తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం నల్గొండ రైస్ ఇండస్ట్రీ,వజ్ర రైస్ ఇంద్రస్ట్రి మరియు జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ,తూకాలు,మరియు రవాణా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు.రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.లారీలు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండకుండా చూడాలని,నిబంధనలు అతిక్రమించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున,రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.రైతులు సైతం తమ ధాన్యాన్ని ఆరబెట్టి,నాణ్యతా ప్రమాణాల ప్రకారం కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపును (ట్రాన్స్‌పోర్ట్) ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు.గడువులోగా ధాన్యం సేకరణ పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి,తహసిల్దార్ కృష్ణయ్య ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి,జాజిరెడ్డిగూడెం తహసిల్దార్ శ్రీకాంత్,ఎంపీడీవో ఝాన్సీ,ఏపిఎం రాంబాబు,నల్గొండ రైస్ ఇండస్ట్రీ,వజ్రా రైస్ ఇండస్ట్రీ రమేష్ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండల కేంద్రంలో రూ.5 కోట్లతో కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం అభివృద్ధి:

**త్రిపురారం మే 04 ( ప్రజా జ్యోతి )**

త్రిపురారం మండల కేంద్రంలోని కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని అత్యాధునిక హంగులతో అప్పు గ్రేడు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు 100 ఎకరాల్లో డెమో ప్లాంట్లు, విత్తన ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. నీటి వసతి, సోలార్ పంపులు, సీసీ కెమెరాలు, యాంత్రికరణ కోసం 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు రూపొందించారు. ఈ కొత్త ప్రయోగాల ద్వారా క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరుగుతుంది.



# ప్రతిభ చూపిన సర్కార్ విద్యార్థులకు .... ఎమ్మెల్యే పాతిక లక్షల భరోసా...!

### ఇక ప్రతి ఏటా... బంగారు భవిత కు అండగా ఉంటా - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ పాఠశాల విద్యార్ధుల బంగారు భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తన ఉదారతను







చాటుకున్నారు. తన జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన నియోజకవర్గంలోని పలు పాఠశాలలకు చెందిన 66 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు 25 లక్షల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని 66 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిటిడి జెఈఓ, రిటైర్డ్ ఐఏఎస్ శరత్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి చదువే అత్యంత గుర్తింపునిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో సాధించాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమన్నారు. ప్రజా ప్రతినిధులు సామాజిక బాధ్యతతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టటం వలన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఇది ఇంకొందరికి స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత, ఇంచార్జ్ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, నూకల వేణుగోపాల్ రెడ్డి గాయం ఉపేందర్రెడ్డి కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

### తరుగు పేరుతో రెండున్నర కిలోలు ఎక్కువ తూకం ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం సిపిఎం జిల్లా నాయకుడు శ్రీనివాసచారి విమర్శలు

సంస్థాన్ నారాయణపురం, మే 04, (ప్రజాజ్యోతి) : తరుగు పేరుతో క్వింటాల్కు రెండున్నర కిలోలు అధిక తూకం వేస్తూ రైతులకు తీవ్ర నష్టం కలగజేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జీ శ్రీనివాసచారి ఆరోపించారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. అనంతరం శ్రీనివాస చారి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో తరుగు, తాలు తేమ పేరుతో ప్రతి క్వింటాలుకు రెండున్నర కిలోల ధాన్యాన్ని బరువును అధికంగా తూకం వేస్తూ రైతులకు ప్రభుత్వమే అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో తీవ్ర జాప్యం చేస్తున్నారని విమర్శించారు. వెంట వెంటనే ధాన్యాన్ని తూకం వేసి తరలించాలన్నారు. నెల రోజులు కావస్తున్నా ఇంకా 20 శాతము దాన్యం కూడా తూకాలు వేయలేదని గుర్తు చేశారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలిస్తే బయటి వ్యాపారులకు అమ్మితేనే కొన్ని ఇబ్బందులు తగ్గుతున్నాయని వివరించారు. వెంటనే ప్రభుత్వం గ్రేడ్ వన్ ధరలు చెల్లించి వెంట వెంటనే తూకాలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి కొమ్ము మల్లేశం, నాయకులు దోనూరు లక్ష్మారెడ్డి, సత్తయ్య, రొమ్ముల గాలయ్య, సుర్కంటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 04(ప్రజాజ్యోతి):**

రానున్న 4రోజుల్లో అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ సూచనలతో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో యంత్రాంగం అందుబాటులో ఉండాలని సూచించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు,మండల వ్యవసాయ అధికారులు,తహశీల్దార్లు, ఎంపీడీఓలు వచ్చే 4రోజుల పాటు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.ప్రత్యేక అధికారులు ప్రతి రోజు రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యల ను చేపట్టాలన్నారు.లోతట్టు ప్రాంతాలు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని ముందస్తుగా తరలించాలని సూచించారు.తప్పనిసరి పరిస్థితుల ప్రభావంతో వర్షంతో ధాన్యం తడిస్తే తడిచిన ధాన్యాన్ని తక్షణమే బాయిల్డ్ మిల్లుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సూర్యాపేట డివిజన్ తో పాటు కొంత మునగాల,కోదాడ ప్రాంతాలలో అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.అకాల వర్షాల కారణంగా రైతులను,కొనుగోలు కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని,ధాన్యం తూకం అయినా వెంటనే మిల్లులకు తరలించెందుకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.మిల్లులకు వెళ్లిన లారీలు ఆన్ లోడింగ్ పూర్తి చేసిన వెంటనే మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచాలని అన్నారు.మిల్లుకు వెళ్లిన లారీ వెంటనే లోడింగ్ పూర్తి చేసుకొని తిరిగొచ్చే బాధ్యత అధికారులదని స్పష్టం చేశారు.రోజుకు 15వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రోక్యూర్ మెంట్ చేస్తేనే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ సజావుగా సాగుతుందని అందుకు మిల్లర్లు సహకరించాలని కోరారు.ట్యాబ్ ఎంట్రీలు రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు చెలించెందుకు స్పీడప్ చేయాలన్నారు.ట్యాబ్ ఎంట్రీ వేగంగా




చేయడంతోనే ఒక్కరోజులోనే రైతుల ఖాతాలో రూ.44 కోట్ల నగదు జమ చేయడం జరిగిందన్నారు.వచ్చే బుధవారం వరకు జిల్లాలో రూ.300కోట్ల పేమెంట్స్ సంబంధించిన ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు.అదనంగా లారీలను కేటాయించి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 7న కోదాడకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు రాక

## నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణుల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు

**కోదాడ టౌన్, మే 04 (ప్రజా జ్యోతి):**

కోదాడలో ఈ 7న గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బి ఆర్ఎస్ శ్రేణుల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి శాసనసభ పక్ష ఉప నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.. ఈ మేరకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు.. ఉదయం నియోజకవర్గంలోని మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం లో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.. ఆ తరువాత పలు ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు అనంతరం కోదాడ గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బీ ఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ బహిరంగ సభకు జన సమికరణ

## పెంబల జానయ్య ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

**మునుగోడు, 0 మే,04, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్ లో మండల కమిటీ మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి చెన్ను వెంకట్ నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ మే 10 నా హైదరాబాదులో జరిగే నరేంద్ర మోడీ గారి బహిరంగ సభకు జన సమీకరణ కోసం కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు. అనంతరం వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా





పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జాతీయ అధ్యక్షులు నితిన్ నవీన్ నాయకత్వంలో పశ్చిమబెంగాల్ ,అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాలలో విజయం సాధించిన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది. పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలు అభివృద్ధి పారదర్శక పాలన జాతీయతకు మద్దతు ఇస్తూ భారతీయ జనతా పార్టీకి ఘన విజయం అందించారని నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ ఘనవిజయమని మాట్లాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ అభిమానుల పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మే 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పాలనలో వేగం, పారదర్శకత, బాధ్యతను పెంపొందించడంతోపాటు, వివిధ పథకాల లబ్ధిని లబ్ధిదారులు పొందడంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రజల సమస్యల సత్వరమే పరిష్కరించే విషయమై రాష్ట్రప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. అలాంటి ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని డివిజన్ స్థాయి వరకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సోమవారం జిల్లాలోని నల్గొండ, దేవరకొండ, చండూరు, మిర్యాలగూడ డివిజన్లలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వెంటనే పరిష్కరించాలని, ఒకవేళ ఆలస్యం అవుతే 30 రోజుల్లో తప్పనిసరిగా పరిష్కారం చూపాలని, పరిష్కరించిన ఫిర్యాదుల విషయాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, అన్ని ఫిర్యాదులను ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ ఫిర్యాదులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఏదైనా పరిష్కారం కానీ,సాధ్యం కానీ ఫిర్యాదు ఉంటే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారి పై ఉందని అన్నారు. ఒకవేళ వారి పరిధిలో పరిష్కారం కానివి జిల్లా స్థాయికి పంపించాలని చెప్పారు. ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో కూడా ఫిర్యాదులను సమర్పించవచ్చని, వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజావాణి ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు కలెక్టర్ కార్యాలయానికి పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నాటి ఫిర్యాదులలో వ్యక్తిగత అంశాలతో పాటు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, పింఛను తదితరు అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు. కాగా ఈ సోమవారం జిల్లా ప్రజావాణి కి రెవెన్యూ శాఖకు సంబంధించి (52) ఇతర శాఖలకు సంబంధించి (58) ఫిర్యాదులు వచ్చాయి. అంతేకాక ఈ సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఈ క్రింది విధంగా ఫిర్యాదులు వచ్చాయి. నల్గొండ డివిజన్ కు సంబంధించి మొదటి రోజు (15) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ డిపార్ట్మెంట్ కి సంబంధించి 13, పంచాయతీరాజ్ కి సంబంధించి- 2 ఫిర్యాదులు వచ్చినట్లు నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ కు సంబంధించి ( 22) ఫిర్యాదులు రాగా, రెవెన్యూ కు- 9, బీసీ సంక్షేమ శాఖ కు -1,గృహ నిర్మాణ -1,మున్సిపల్-1 సర్వే ల్యాండ్ రికార్డ్స్ -1,పోలీసు-1, ఎంపీడీవో -1 ఫిర్యాదులు వచ్చినట్లు మిర్యాలగూడ ఇన్చార్జి సబ్





కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. చండూరు రెవెన్యూ డివిజన్ కు సంబంధించి (4) ఫిర్యాదులు రాగా, వ్యవసాయ శాఖకు-1, గృహ నిర్మాణ శాఖకు-1, రెవెన్యూ శాఖకు-2 ఫిర్యాదులు వచ్చాయని చండూరు ఆర్డీవో శ్రీదేవి తెలిపారు. అత్యధికంగా దేవరకొండ డివిజన్ లో (25) ఫిర్యాదులు స్వీకరించినట్లు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తెలిపారు. ఇందులో రెవెన్యూ కు సంబంధించి- 17, పంచాయతీరాజ్ కు -5, ఎలక్ట్రిసిటీ -1,హౌసింగ్ -1,ట్రైబల్ వెల్ఫేర్ కు సంబంధించి-1 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా స్థాయి ప్రజావాణి కి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



# కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### రానున్న మూడు, నాలుగు రోజులు అకాల వర్షాలు కురిసేందుకు అవకాశం ఉంది

### ధాన్యం కొనుగోలును వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశం

**నల్గొండ మే 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రానున్న మూడు, నాలుగు రోజులు అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ధాన్యం సేకరణ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం సేకరణ పై సోమవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి వాకిటి శ్రీహరిలతో కలిసి జిల్లా కలెక్టర్లు, ధాన్యం సేకరణ సంబంధిత శాఖల అధికారులతోవీడియో కాన్ఫరెన్స్



నిర్వహించారు. నల్గొండ జిల్లాలో ఆదివారం పెద్ద ఎత్తున కురిసిన వర్షానికి ధాన్యం తడిసిన విషయాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ను అడుగగా, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సమాధానం ఇస్తూ ఆదివారం సాయంత్రం 4.45-5 గంటల మధ్య గాలితో కూడుకున్న భారీ వర్షం వచ్చిందని, దీని కారణంగా జిల్లాలోని నల్గొండ, మిర్యాలగూడ, హాలియా తదితర ప్రాంతాలలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసిందని, కల్లాలలో ఉన్న ధాన్యం తో పాటు, కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్లు కప్పుకున్నారని, అయినప్పటికీ బలమైన ఈదురు గాలుల కారణంగా టార్పాలిన్లు ఎగిరిపోయి దాన్యం తడిసిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం తడిసిన ధాన్యం ఆరిపోయిందని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద ఉన్న ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న మూడు, నాలుగు రోజులు అకాల వర్షాలు వచ్చేందుకు అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు . లారీల సమస్య లేకుండా తగినన్ని లారీలు ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభమైన వెంటనే రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల వల్ల ధాన్యం తడవకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. గత సాయంత్రం కురిసిన అకాల వర్షాల వల్ల రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో కల్లాలలో ఉన్న ధాన్యంతో పాటు, కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడిసిపోయిందని, రానున్న మూడు, నాలుగు రోజులు కూడా అకాల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున ఇన్చార్జి మినిస్టర్లు, జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి మే నెల మొత్తం అత్యంత కీలకమైన మాసమని, అందువల్ల పూర్తి క్రమంగా ఉండి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని ఆదేశించారు.





గత రెండు సంవత్సరాలు రాష్ట్రంలో ధాన్యం సేకరణ సవ్యంగా సాగిందని, ఈ సంవత్సర కూడా అదే విధంగా నిర్వహించాలని, జిల్లా కలెక్టర్లు ముందే వాతావరణ శాఖ నుండి వెదర్ రిపోర్ట్ తెప్పించుకొని ధాన్యం తడవకుండా సంసిద్ధం కావాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సంరక్షించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ ల పై ఉందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం తన నియోజకవర్గంలో సైతం పెద్ద ఎత్తున వర్షం రావడం జరిగిందని, దీనివల్ల ధాన్యం తడిసిపోయిందని, గడచిన రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం అత్యధికంగా ధాన్యం దిగుబడులు వచ్చాయని, దీని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్పోర్ట్ సమస్యలు రాకుండా చూడాలని, గన్ని బ్యాగుల సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్లు సంబంధిత ఇంచార్జ్ మంత్రులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని, జిల్లా కలెక్టర్లు ధాన్యం కొనుగోలు పై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని, గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి మొదులుకొని పై స్థాయి వరకు ధాన్యం కొనుగోలను పర్యవేక్షణ చేయాలని చెప్పారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, పౌరసరఫరాలు, ట్రాన్స్పోర్ట్ అధికారులు, మార్కెటింగ్ శాఖ ఏడి చాయ దేవి, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి విజయం పట్ల పటాకుల తో సంబరాలు



**సంస్థాన్ నారాయణపురం,**

మే 04, (ప్రజాజ్యోతి) : దేశవ్యాప్తంగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడింటిలో బిజెపి గెలుపొందడం పట్ల సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సుర్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా ల ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లోను బిజెపి ని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ బిజెపి గెలిచే అవకాశాలు ఉన్నాయన్నారు. మోడీ అమిత్యాల పట్ల దేశ ప్రజలకు ఉన్న విశ్వాసంతోనే దేశవ్యాప్తంగా బిజెపిని ప్రజలు గెలిపిస్తున్నారని కొనియాడారు. త్వరలో ప్రధాని మోడీ తెలంగాణకు వస్తున్నారని దీనితో తెలంగాణలో మార్పు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, జిల్లా నాయకులు దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, నందగిరి జగత్ కుమార్, సూరపల్లి శివాజీ, మండల నాయకులు చిలువేరు వెంకటేష్, వెలిజాల శ్రీను, కట్కూరి లక్ష్మి వెంకటేష్, గోల్లూరి యాదగిరి, పుష్కాగులగిరి బాబు, గుండె మల్లేష్, వంటల గణేష్ యాదవ్, సింగం బిక్షపతి, ఇంద్రసేనారెడ్డి, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బోడ అనిల్ కుమార్, కట్కూరి శ్రీకాంత్ గౌడ్, షకీలామెట్ల వెంకటేశం, పాలకూర లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మండే ఎండలో కష్టజీవుల పోరాటం... జాగ్రత్తలే ప్రాణరక్షణ

**భూదాన్ పోచంపల్లి, మే 04 (ప్రజాజ్యోతి)**

వేసవి ఎండలు మండిపోతున్న ఈ కాలంలో నేలపై చెమట చిందిస్తూ జీవనాన్ని నెట్టుకుపోతున్న రైతులు, కార్మికుల పరిస్థితి హృదయాన్ని కలచివేస్తోంది. ఉదయం సూర్యుడు ఉదయించగానే పనిలో నిమగ్నమై, మధ్యాహ్నానికి మండే ఎండను ఛేదిస్తూ కుటుంబాల కోసం కష్టపడుతున్న వారి శ్రమ వర్ణనాతీతం. అయితే ఈ ఎండలు ఎంత కఠినమో, ఆరోగ్యంపై అంతే ప్రమాదకరం కూడా. ప్రతి చెమట చుక్క వెనుక ఒక కుటుంబం ఆశలు, ఒక భవిష్యత్తు దాగి ఉంది. అలాంటి సమయంలో ఆరోగ్యం కాపాడుకోవడం అత్యంత అవసరం. మధ్యాహ్నపు మండుటెండలో పని చేయడం వల్ల శరీరంలో నీటి లోపం, తీవ్రమైన అలసట, సన్‌స్ట్రోక్ వంటి ప్రమాదాలు తలెత్తే అవకాశముంది. అందువల్ల రైతులు, కార్మికులు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎండలో పని చేసే సమయంలో తలకు గుడ్డ కట్టుకోవడం, తరచూ నీరు తాగడం, వీలైనప్పుడల్లా చెట్ల నీడలో విశ్రాంతి తీసుకోవడం ఎంతో అవసరం. శరీరం ఇచ్చే చిన్న సంకేతాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆగి విశ్రాంతి తీసుకోవాలి. కొద్దిసేపు నీడలో కూర్చోవడం, ఒక గ్లాస్ నీరు తాగడం---ఇవి చిన్న విషయాల్లా అనిపించినా ప్రాణాలను కాపాడగలవు. మన కష్టజీవులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు సంతోషంగా ఉంటాయి, గ్రామాలు సంతోషంగా ఉంటాయి. అందుకే "పని ముఖ్యం... కానీ ప్రాణం అంతకంటే ముఖ్యం" అనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఈ ఎండకాలంలో ప్రతి రైతు, ప్రతి కార్మికుడు అప్రమత్తంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... వారి కష్టం ఫలించి ప్రతి ఇంట్లో సంతోషం నిండాలని ఆశిద్దాం.



# బెంగాల్ లో చారిత్రాత్మక విజయం సాధించిన బీజేపీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 04(ప్రజాజ్యోతి):వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా సోమవారం సూర్యాపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలను ఘనంగా చేసుకున్నారు.కొత్త బస్టాండ్,వాణిజ్య భవన్ సెంటర్ వద్ద టపాసులు కాల్చి శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.బెంగాల్ ప్రజలు బీజేపీకి ఓటు వేసి అత్యధిక స్ధానాలలో గెలిపించారని అన్నారు.అస్సాంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిందని తెలిపారు.తెలంగాణలో కూడా బీజేపీ విజయం సాధిస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల్ల నరసింహ, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి.అబిద్, జిల్లా నాయకులు సలిగంటి వీరేంద్ర , కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవన్, జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ్ గౌడ్, రంగినేని లక్ష్మణరావు, గోగుల రమేష్ , మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి, మాధవరపు అనిల్ , పాత సూర్యాపేట సర్పంచ్ పాటీ





కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సంస్థాన్ నారాయణపురం,**

మే 04, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడీల బావి తండా సర్పంచ్ కాట్రోత్ లక్ష్మీసాగర్, రాచకొండ సర్పంచ్ కాట్రోత్ కవిత రఘు, వ్యవసాయ అధికారి, మాజీ సర్పంచు గన్నా నాయక్, ఉప సర్పంచ్లు వినోద్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎండలకు చెక్... కూలీలకు ఓఆర్ఎస్ రక్షణ







**మునగాల, మే 04 (ప్రజా జ్యోతి):**

మునగాల మండలం విజయరాఘవాపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీల ఆరోగ్య పరిరక్షణకు వినూత్న కార్యక్రమం చేపట్టారు. మండుతున్న వేసవి ఎండల ప్రభావంతో కూలీలు నీరసం, డీహైడ్రేషన్, అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండేందుకు గ్రామ ఉప సర్పంచ్ ఆర్.ఎం.పి కత్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల పంచాయతీ అధికారి డి. నరేష్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో కూలీలు ఎక్కువసేపు ఎండలో పనిచేయాల్సి వస్తుండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శరీరానికి అవసరమైన ద్రవాలు, లవణాలు సమతుల్యం చేయడంలో ఓఆర్ఎస్ వినియోగం ఎంతో ఉపయోగకరమని వివరించారు. కూలీలు తరచూ నీరు తాగడం, మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకర పిచ్చయ్య, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్. లింగయ్య, మెట్లు మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో కూలీల సంక్షేమం కోసం తీసుకుంటున్న ఈ చర్యలను స్థానికులు అభినందించారు.

# ఐకేపీ సెంటర్‌లో రైతుల గోడు

### ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలి!

### రైతుల తరపున పోరాటం చేస్తాం

### బిఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి

**మునుగోడు, 0 మే,04, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండలం కేంద్రంలోని పలివెల గ్రామంలో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని దీ=ూ నాయకురాలు శ్రీమతి పాల్వాయి స్రవంతి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు వేగవంతం చేయాలి: వడ్లు తెచ్చి రోజులు గడుస్తున్నా కాంటా పెట్టకపోవడం దారుణం తరుగు పేరుతో దోపిడీ ఆపాలినిబంధనల ప్రకారం 40.7 కేజీలు ఉండాల్సిన బస్తాకు, ఏకంగా 42 కేజీలు తూకం వేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు ఆకాశం మేఘావృతమై వర్షం ముప్పు పొంచి ఉన్నందున, రైతుల ధాన్యం తడవకముందే తక్షణమే కొనుగోలు



పూర్తి చేయాలి. రైతు పక్షపాతిగా దీ=ూ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే రైతుల తరపున పోరాటం ఉధృతం చేస్తాం. అన్నారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గువ్వల బాలరాజు, బి ఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ లో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలి .. ఆర్డీఓ కృష్ణ రెడ్డి



**భువనగిరి,మే 4(ప్రజాజ్యోతి)**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్, లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు ఆర్డీఓ కార్యాలయం సమావేశ, మందిరంలో,జరిగిన ప్రజావాణి,కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి,వివిధ ప్రాంతాల ప్రజల నుండివచ్చిన అర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో,వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు,పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమం లో వివిధమండలాల తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**మఠంపల్లి మే 04 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నూతన పాలకవర్గం దేవాదాయ శాఖ అధికారుల చే దేవాలయ ప్రాంగణంలో సోమవారం ప్రమాణ స్వీకారం నిర్వహించారు.అనంతరం చైర్మన్ గా సింగవరపు



సైదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అష్టోత్తరము నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మిర్యాలగూడ పరిశీలకులు ఎన్.సంతోష్ రెడ్డి,కార్యనిర్వాహకులు టీవీ చలపతి నాగేళ్ల శంబిరెడ్డి,అర్చకులు రామకృష్ణమాచార్యులు,సర్పంచ్ ప్రతాపరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండేటి రామిరెడ్డి,ధర్మకర్తలు వీరారెడ్డి మల్లేశ్వరి సైదులు శివ పాల్గొన్నారు

# సిఎం స్టాలిన్ కు తమిళ ప్రజలు బిగ్ షాక్.. టివికె అభ్యర్థి చేతిలో ఓటమి

డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కు తమిళ ప్రజలు బిగ్ షాకిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కొళత్తూరు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన స్టాలిన్ ఓటమిపాలయ్యారు. కొళత్తూరులో సిఎం స్టాలిన్ పై టివికె అభ్యర్థి విఎస్ బాబు గెలుపొందారు. మరోవైపు, చేపాక్ నుంచి పోటీ చేసిన ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. కాగా, టివికె విజయ్.. తమిళనాడు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించారు. అసెంబ్లీ ఎన్నికల బరి లోకి దిగిన తొలిసారే అధికారం దిశగా దూసుకుపోతోంది. వందకు పైగా స్థానాల్లో టివికె ముందంజలో కొనసాగుతోంది. దీంతో విజయ్.. ముఖ్యమంత్రిగా తమిళనాడులో చక్రం తిప్పనున్నాడు.

# ఆ విధంగానే ఓట్లను దొంగలించారు: మమతా

**పశ్చిమ బెంగాల్:**

ఈ ఎన్నికల్లో టిఎంసి గెలవబోతుందని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి టిఎంసినే విజేతగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల ఫలితాల సరళిపై మమతా బెనర్జీ స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. చాలా చోట్ల 14 నుంచి 18 రౌండ్ల వరకు లెక్కింపు కొనసాగుతుందని, ఓట్ల లెక్కింపు కేంద్రాల నుంచి టిఎంసి నేతలు వెళ్లొద్దని సూచించారు. ఇప్పటి వరకు 2నుంచి 4 రౌండ్ల లెక్కింపే జరిగిందని, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి టిఎంసినే విజేతగా నిలుస్తుందని తెలియజేశారు.

# దారి తప్పిన బాల్యం.. అంతర్రాష్ట్ర బైక్ దొంగలుగా మార్చింది...

## ఆట కట్టించిన వన్ టౌన్ పోలీసులు 7 బైకులు స్వాధీనం

## జువైనల్ హోమ్ కు బాలనేరస్తుల తరలింపు





**మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ):**

విలాసాలకు అలవాటు పడి చిన్న వయసులోనే దారి తప్పిన ఇద్దరు అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహన దొంగలైన 15 సంవత్సరాల బాల నేరస్తులను నల్గొండ జిల్లా మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి ఏడు బైకులను స్వాధీనం చేసుకున్నారు.మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి కె.రాజశేఖర్ రాజు ఈ కేసు వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఈదులగూడాకు చెందిన ముగ్గురు బాలురు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఈ ముఠాపై పోలీసులు నిఘా ఉంచారు. నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టిన వన్ టౌన్ పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.మరొకరు పరారీలో ఉన్నారు. నిందితులిద్దరూ బాల నేరస్తులు కావడం గమనార్హం.చిన్నతనంలోనే జలసాలకు, చెడు వ్యసనాలకు అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాల బాట పట్టారు.వీరు కేవలం తెలంగాణలోనే కాకుండా పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లోనూ తమ హస్తలాఘవాన్ని ప్రదర్శించారు.ప్రధానంగా దాచేపల్లి (ఏపీ ), హుజూర్ నగర్, మిర్యాలగూడ పట్టణాల్లోని రద్దీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని వాహనాలను అపహరించేవారు.నిందితుల వద్ద నుండి బజాజ్ కంపెనీలకు చెందిన 7 పల్సర్ బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు.చిన్న వయసులోనే విలాసాలకు అలవాటు పడి నేరాల బాట పడుతుండటం ఆందోళనకరమన్నారు.అలాగే వాహనదారులు తమ వాహనాలకు డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటుచేసుకోవాలని,సీసీ కెమెరాల నిఘా ఉన్న ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని కోరారు. కేసును చాకచక్యంగా ఛేదించిన వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు, ఎస్సై ఏ సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుళ్లు నల్లగంతుల శీను గద్దెల హుస్సేన్ వెంకటేశ్వర్లు వీరబాబు నరసింహ ప్రసాద్ లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పాపం పసిపాప... ఆచూకీ తెలిస్తే చెప్పండి..! - డీఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, మే 04,( ప్రజాజ్యోతి ):**




లోకం పోకడ తెలియని చిన్నారి ఆ పసిపాప... కంటికి రెప్పలా కాపాడాల్సిన తల్లి మతిస్థిమితం కోల్పోయిన స్థితిలో చిన్నారిని బయటకు తీసుకువెళ్లి ఎక్కడో వదిలేసింది... పది రోజులైనా ఆ పాప జాడ తెలియరాకుంది... ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని మిర్యాలగూడ డిఎస్పీకే రాజశేఖర్ రాజు కోరారు. సోమవారం మిర్యాలగూడ వన్ టౌన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం సందర్భంగా తప్పిపోయిన చిన్నారి బాలిక లక్ష్మి ఫోటో తో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి వివరాలు వెల్లడిస్తూ మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ నగర్కు చెందిన చిన్నారి లక్ష్మి ని మానసిక వికలాంగురాలు అయిన తల్లి దివ్య ఏప్రిల్ 25వ తారీకున బయటకు తీసుకువెళ్లి ఎక్కడో వదిలేసి వచ్చింది. విషయం తెలుసుకున్న పోలీసులు చిన్నారి కోసం వెతికినప్పటికీ ఎక్కడ కనిపించలేదు. ఇప్పటికే చిన్నారిని కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. బహుశా ఎవరైనా పిల్లలు లేనివారు చిన్నారిని పెంచుకునేందుకు తీసుకుపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. అలా తీసుకుపోవటం అక్రమం అవుతుందని, చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతగా చిన్నారిని పెంచుకోవాలని ఉంటే, చట్ట ప్రకారం దత్తత స్వీకరణ చేయాలని సూచించారు. ప్రస్తుతం దత్తత స్వీకరణ కూడా నిబంధనలు సడలించి సులభతరమయ్యాయని ఎవరూ భయపడాల్సిన పనిలేదని తెలిపారు. చిన్నారి ఆచూకీ తెలిపిన వారు సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట సిఐలు ఎం నాగభూషణరావు, జె సోమ నరసయ్య, ఎస్సైలు సైదిరెడ్డి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

